

## నృత్య గణపతి

ఈ గణపతిని తాండవ గణపతి అని కూడా ఉంటారు. పసిబాలుడి రూపంలో... ఆనంద తాండవం చేస్తుంటాడు. ఈయన మోక్ష స్వరూపుడు కొలిచిన వారికి సంతృప్తిని, మనశ్శాంతిని ఇస్తాడు.

## ఊర్ధ్వ గణపతి



పసుపు పచ్చని శరీర ఛాయ కలిగి ఉంటాడు. ఎడమ తొడపై లక్ష్మీదేవి కూర్చొని ఉంటుంది. తనను నమ్ముకున్న భక్తులకు పాప విమోచనం చేస్తాడు.



## ఏకాక్షర గణపతి

ఏకాక్షర గణపతి భక్తుల చింత, శోకం, అజ్ఞానం పోగొడతాడు. ప్రశాంతతను, సంతోషాన్ని కలిగిస్తాడు.

## త్రయక్షర గణపతి



విఘ్నాలు తొలగించి, సర్వసిద్ధిత్వం కలిగించి అజ్ఞాన విముక్తులను చేస్తాడు త్రయక్షర గణపతి.



## వర గణపతి

ఈయన సులభ ప్రసన్నుడు. కోరిన వరాలన్నీ తక్షణమే ప్రసాదిస్తాడు.

## క్షిప్ర ప్రసాద గణపతి



ఈ గణపతి కీర్తి ప్రతిష్ఠలు, పదవులు, సత్కారాలు అందజేస్తాడు.

(కింది శ్లోకం చదువుతూ ఆవు పాలు, పెరుగు, నెయ్యిలతో కూడిన మిశ్రమాన్ని సమర్పించాలి)

**మధుపర్కం** శ్లో॥ దధిక్షీరసమాయుక్తం మధ్వాజ్యేన సమన్వితమ్ ।
మధుపర్కం గృహాణేదం గజవక్త్ర నమోస్తుతే ॥
ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః
మధుపర్కం సమర్పయామి

(కింది శ్లోకాన్ని చదువుతూ పుష్పంతో స్వామిపై పంచామృతాలు చిలకరించాలి)

**పంచామృతం** శ్లో॥ స్నానం పంచామృతైర్దేవ గృహాణ గణనాయక
అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ గణపూజితః॥
ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః
పంచామృత స్నానం సమర్పయామి

(కింది శ్లోకాన్ని చదువుతూ పుష్పంతో నీటిని రెండుసార్లు స్వామిపై చల్లాలి)

**శుద్ధోదక స్నానం** శ్లో॥ గంగాది సర్వతీర్థేభ్య ఆహృతైః అమలైర్జలైః।
స్నానం కురుష్వ భగవాన్ ఉమాపుత్ర నమోస్తుతే॥
ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః
శుద్ధోదక స్నానం సమర్పయామి.
స్నానానంతరం పునః శుద్ధాచమనీయం సమర్పయామి.

(కింది శ్లోకం చదువుతూ పత్తితో చేసిన వస్త్రాన్నిగానీ, రెండు పుష్పాలను గానీ వినాయకుడికి సమర్పించాలి)

**వస్త్రం** శ్లో॥ రక్తవస్త్రద్వయం చారు దేవయోగ్యంచ మంగళం
శుభప్రదం గృహాణత్వం, లంబోదర హరాత్మజ॥
ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః
వస్త్రయుగ్మం సమర్పయామి

(కింది శ్లోకాన్ని చదువుతూ పత్తితో చేసిన యజ్ఞోపవీతాన్ని స్వామికి వెయ్యాలి)

**యజ్ఞోపవీతం** శ్లో॥ రాజతం బ్రహ్మసూత్రం చ కాంచనంచోత్తరీయకం –
గృహాణ దేవ సర్వజ్ఞ భక్తానామిష్ట దాయక॥
ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః
యజ్ఞోపవీతం సమర్పయామి

(కింది శ్లోకాన్ని చదువుతూ పుష్పంతో గంధాన్ని స్వామిపై వెయ్యాలి)

**గంధం** శ్లో॥ చందనాగరు కర్పూర కస్తూరీ కుంకుమాన్వితమ్।
విలేపనం సురశ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్॥
ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః
దివ్య శ్రీ చందనం సమర్పయామి

(కింది శ్లోకాన్ని చదువుతూ అక్షతలు స్వామిపై వెయ్యాలి)

**అక్షతలు** శ్లో॥ అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాన్
తండులాన్ శుభాన్।
గృహాణ పరమానంద శంభుపుత్ర నమోస్తుతే॥
ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః
అలంకరణార్థం హరిద్రాక్షతాన్ సమర్పయామి

(కింది శ్లోకాన్ని చదువుతూ పుష్పాలు స్వామిపై వెయ్యాలి)

**పుష్పములు** శ్లో॥ సుగంధాని చ సుపుష్పాణీ జాజీకుంద
ముఖానిచ – ఏకవింశతి పత్రాణి
సంగృహాణ నమోస్తుతే॥
ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః
పుష్పాణి పూజయామి

తరువాయి 18వ పేజీలో...